నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

శుక్రవారం 17 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 17, 2023 | KHAMMAM | పేజీలు PAGES : 12


# సత్తుపల్లిని అద్భుతంగా తీర్చిదిద్దా

- మరోసారి అవకాశమిస్తే రాష్ట్రంలోనే ముందంజలో నిలుపుతా..
- గతంలో ఇక్కడ గెలిచిన వారు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదు..
- ప్రచారంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర

12



అడవిమల్లెలో దివ్యాంగుడిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సండ్ర

- షాదీముబారక్ ద్వారా 2.77 లక్షల మందికి రూ.2,300 కోట్ల సాయం
- తెలంగాణ వచ్చాక మైనార్టీల అభివృద్ధికి రూ.10,600 కోట్ల వ్యయం
- ఉమ్మడి జిల్లాలోని పది చోట్లా మైనార్టీలు బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- ఆర్ఎస్ఎస్ భావజాలమున్న పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి బుద్ధి చెప్పాలి
- ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో చెప్పుకోలేని దుస్థితి కాంగ్రెస్ పార్టీది..
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ
- ఖమ్మంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ గెలుపును కాంక్షిస్తూ ఎంపీ నామాతో కలిసి నగరంలో రోడ్ షో



మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీ

# కేసీఆర్‌తోనే ముస్లింలకు మేలు

‘మైనార్టీలను అన్ని విధాలా ఆదుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మైనార్టీ ప్రజలు అండగా నిలవాలి. ఉమ్మడి జిల్లాలోని పది స్థానాల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి. తెలంగాణ సిద్ధించిన తర్వాత మైనార్టీల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10,600 కోట్లు వెచ్చించింది. ఇందులో షాదీ ముబారక్ ద్వారా 2.77 లక్షల మందికి రూ.2,300 కోట్ల సాయాన్ని అందించింది. కేసీఆర్ ప్రభుత్వంలోనే మైనార్టీలకు అనేక ప్రయోజనాలు చేకూరాయి’ అని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. గురువారం బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ నగరంలో ఎంపీ నామా నాగేశ్వరరావుతో కలిసి రోడ్‌షో నిర్వహించారు. తొలుత బీఆర్ఎస్ జిల్లా కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. – ఖమ్మం, నవంబర్ 16



మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీ, పక్కన మంత్రి పువ్వాడ, ఎంపీ నామా

# అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

ఎర్రుపాలెం ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు

10



10, 12వ పేజీలో..

- అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా..
- నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా
- దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలపై దృష్టి సారిస్తా
- జడ్పీ చైర్మన్‌గా అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేశా
- ‘నమస్తే’తో మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు

# ప్రజలు ఆశీర్వదిస్తే ‘మధిర’ రూపురేఖలు మారుస్తా

నమస్తే ఇంటర్వ్యూ INTERVIEW



‘మధిర నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు. నిత్యం అందుబాటులో ఉండే నాయకుడే కావాలంటున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో ఓటమి పాలైనా ముఖ్యమంత్రి కేసీఆర్ నాకు జడ్పీ చైర్మన్ పదవిని అందించారు. ఆ హోదాలోనే నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇప్పటికే ఎంతో అధ్యయనం చేశాను. సమస్యలపై అధ్యయనం చేసే అలవాటు నాకు విద్యార్థి దశ నుంచే ఉన్నది. ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదిస్తే ఎమ్మెల్యేగా గెలిచి మధిర నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా’ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఆయన ‘నమస్తే’తో కాసేపు ముచ్చటించారు. నియోజకవర్గ అభివృద్ధిపై తన విజన్‌ను పంచుకున్నారు.

– ఖమ్మం, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

వివరాలు 02లో..

## బీఆర్ఎస్ గెలిస్తేనే.. మరిన్ని సంక్షేమ పథకాలు

- అపరిచితుల మాయమాటలు వింటే మోసపోవడం ఖాయం
- పనిచేసే వాళ్లను ఆదరించండి.. మోసగాళ్లకు బుద్ధిచెప్పండి..
- ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్

12



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్



## మూడోసారీ కేసీఆరే ముఖ్యమంత్రి

- దేశంలో తెలంగాణను నంబర్ వన్‌గా నిలిపిన ఘనత ఆయనదే..
- నేలకొండపల్లి ప్రచారంలో ఖమ్మం ఎంపీ నామా

12వ పేజీలో